Vaartha

# L.V Prasad stamp to be launched on 5th

clip 1 Edition: Hyderabad Clip Date: 2-September-2006 Page No: 19 Clip Height/Width: 8 cm/14 cm

## 5న 'ఎల్వీ' పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ

ప్రభాతవార్త సిటీబ్యూరో

హైదరాబాద్, సెప్టెంబర్ 1

ఎల్వీ ప్రసాద్. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఓ దార్శనికుడాయన. నటునిగా, నిర్మాతగా, దర్శకునిగా చిత్ర పరిశ్రమకు సేవలందించిన ఘనపాఠి. 60వ దశకంలోనే బాలీవుడ్‌లోనూ చిత్రాలను నిర్మించి తెలుగు వాడి సత్తాను చాటిన ఎల్వీ ప్రసాద్ స్మారకార్థం కేంద్రప్రభుత్వం పోస్టల్ స్టాంపును ఆవిష్కరించనుంది. ఈ నెల 5వ తేదీన మాదాపూర్ హైటెక్స్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరుగనుంది. కేంద్ర సమాచార, ఐటి శాఖ సహాయ మంత్రి డాక్టర్ షకీల్ అహ్మద్ పోస్టల్



స్టాంపును ఆవిష్కరిస్తారు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించే ఈ కార్యక్రమంలో కేంద్ర గనుల శాఖ సహాయమంత్రి డాక్టర్ దాసరి నారాయణరావు, సీనియర్ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, కమల్ హాసన్, డివిఎస్ రాజు పాల్గొననున్నారు.

చిత్ర పరిశ్రమలో ఉత్తమ అవార్డుగా చెప్పుకునే దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న ఎల్వీ ప్రసాద్ 1908లో జన్మించారు. ఎగ్జిబిటర్‌గా చిత్రరంగంలో ప్రవేశించిన ఆయన అనంతరం అత్యుత్తమ చిత్రాలను నిర్మించారు. 'గృహప్రవేశం', 'ఇలవేల్పు', 'శారద', 'మిస్సమ్మ' వంటి తెలుగు సినిమాలతో పాటు పలు హిందీ చిత్రాలనూ నిర్మించారు. బంజారాహిల్స్‌లో గల ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, నెక్లెస్‌రోడ్ వద్ద గల ప్రసాద్ ఐమాక్స్ థియేటర్‌ను ఆయన వారసులు నిర్వహిస్తున్నారు.